నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | జూన్ 09, 2024 | www.navatelangana.com

చిప్పలపల్లి సుధాకర్ మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు చిప్పలపల్లి సుధాకర్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో రెండు గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-శాలిగౌరారం



విద్యుద్ఘాతంతో రెండు గేదెలు మృత్యువాతపడిన ఘటన శనివారం మండలకేంద్రంలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... శాలిగౌరారం మార్కెట్ కాలనీకి చెందిన బొడ్డు నాగరాజు రెండు గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఇటీవల వేచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. తెగి పడిన తీగల వద్ద గేదెలు గడ్డి మేస్తుండగా విద్యుద్ఘాతానికి అవి అక్కడిక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ సుమారు రూ.70 వేలు ఉంటుంది. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లే తన రెండు గేదెలు మృతి చెందాయని అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని బాధితుడు కోరారు.

అక్రమంగా లోన్లు పొందుతున్న ముగ్గురు అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



అమాయక ప్రజల ఆధార్ కార్డులు సేకరించి అడ్రెస్లు మారుస్తూ బ్యాంక్ అధికారులను మోసం చేస్తూ లోన్లు పొందుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్టు ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. వారి వద్ద నుండి 27 ఆధార్ కార్డులు, 1,32,600-00, నగదు, 44 సెల్ ఫోన్లు రెండు కార్లు, 83 పాన్ కార్డులు , 18 సిమ్ కార్డులు,92 డెబిట్,క్రెడిట్ కార్డు, 64రబ్బరు స్టాంపులు, 3ల్యాప్‌టాప్‌లు, 1 కలర్ ప్రింటర్,9 బోగస్ సంస్థల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. శనివారం ఆమె విలేకర్లకు వివరాలు వెల్లడించారు. కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామానికి చెందిన కాశమల్ల క్రాంతి కుమార్ హైరాబాబాద్‌లో ఎంబీఏ చదివి తను సాఫ్ట్ వేర్ కంపెనీ స్వయంగా పెట్టుకున్నాడు. నష్టాలు రాగా అదే కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్న శిలువేరు సతీష్‌తో కలిసి తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే దురుద్దేశంతో తన బాబాయి అయిన నల్లగొండ పట్టణానికి చెందిన కాశామల్ల నాగరాజుకి నీకు తెలిసిన చదువు రాని అమాయకుల నుండి ఆధార్ కార్డు తీసుకొస్తే కొంత డబ్బులు ఇస్తానని చెప్పాడు. నాగరాజు సరేనని ఒప్పుకుని అతనికి తెలిసిన కొంత మంది ఆధార్ కార్డులు తీసుకొచ్చి ఇచ్చేవాడు. వారి ఆధార్ కార్డ్‌ల సహాయంతో పాన్ కార్డు తీసుకొని ఫోన్ నెంబర్లతో లింక్ చేయడానికి కొత్త సిమ్ తీసుకొని ఆధార్ కార్డ్‌లను ఫొటోషాప్‌లో అడ్రెస్‌లను మాత్రమే మార్చి మార్ఫింగ్ చేశారు. వాటి ద్వారా వివిధ బ్యాంక్‌లలో అకౌంట్ ఓపెన్ చేసి ఆబ్యాంక్ పాస్ పుస్తకాలను, చెక్ బుక్ లను, ఏటీఎం కార్డులను వారి వద్దనే పెట్టుకుని వాటి ద్వారా నగదు బదిలీ చేసేవారు. వ్యక్తుల బోగస్ కంపెనీలను తప్పుడు పత్రాలను సృష్టించారు. వీరు ఇక్కడ ఉద్యోగస్తులని వీరి ఆదాయం అధికంగా చూపించడానికి కొన్ని లావాదేవీలు చేసి సిబిల్ స్కోర్ పెంచుకొని లోన్లు తీసుకునేవారు. క్రెడిట్ కార్డ్‌లు తీసుకొని బ్యాంక్ కట్టకుండా ఆ డబ్బులతో జల్సాలు వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. నిందితులను అరెస్టు చేసిన వారి వద్దనుండి నగదు, ఆధారుకార్డులు, స్విమ్‌కార్డులు, ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ- నకిరేకల్



పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరుగారిచి నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. శనివారం నకిరేకల్ లోని అమరవీరుల స్మారక భవన్ లో రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు గురించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని, మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నడి నేటి వరకు ప్రతి సంవత్సరం బడ్జెట్ లో కోత విధిస్తూ ప్రస్తుత బడ్జెట్ లో కేవలం రూ. 63 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీని నేటికి నెరవేర్చలేదు అన్నారు లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను మూసివేసి సుమారు 18 కోట్ల మందిని నిరుద్యోగులను తయారు చేసిన ఘనత మోడీ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు ఈ నెల 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, గ్రామీణ అభివృద్ధి రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి లుర్దు మారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, మన్నెం బిక్షం, జోగు లక్ష్మయ్య, సాగర్ల నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ చామలను సన్మానించిన జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

భువనగిరి ఎంపీగా రెండు లక్షల మెజార్టీతో గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి హైదరాబాదులోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృతంలో మునుగోడు నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఎంపీ కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నా రెడ్డి, వంగాల యాదగిరి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు తదితరులు ఉన్నారు.

మల్లన్న గెలుపు పట్ల సీపీఎస్ ఉద్యోగుల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నల్గొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం పట్ల సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ఓట్ ఫర్ ఓపిస్ నినాదంతో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు మల్లన్న గెలుపునకు కృషి చేశారన్నారు.



మెట్రాలజీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- నలుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తూనికల కొలతల శాఖ అధికారులు శనివారం జిల్లా కేంద్రంలోని చేపల మార్కెట్ ను ఆకస్మికంగా తనికి చేసి తక్కువ తూకం వేస్తున్న నలుగురు చేపల విక్రయదారుల పై కేసులు నమోదు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా చేపల మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసులు తెలిపారు. తక్కువ తూకం వేస్తూ ప్రజలను మోసం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో ,, సాధించిన ఫలితాలపై విస్తృత ప్రచారం అవసరం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ఫలితాలపై విస్తృత ప్రచారం అవసరమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్వాడ ఉపాధ్యాయులచే రూపొందించిన కరపత్రాలను ఆయన ఆయన విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాలలో సాధించిన ప్రగతి, ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న మౌలిక భౌతిక సదుపాయాల సంబంధించి ఇంటింటిక్కి తిరిగి తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో తాగునీటి సౌకర్యం ఎలక్ట్రిఫికేషన్ మైనర్ రిపేర్లు మూత్రశాలలు మరుగుదొడ్ల రిపేర్లు,నిర్మాణానికి నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిందన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో గ్రౌండ్ నందు మట్టి పోయించి లెవెల్ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు, విజయ కుమారి, ధర్మానాయక్, కరుణాకర్ రెడ్డి, కస్తూరి ప్రభాకర్, కౌన్సిలర్ లావూరి రవి, పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చలపతిరావు, ధీరావత్ రవితేజ, కుర్ర నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు పటిష్ట బందోబస్తు

- ఎస్పీ చందనా దీప్తి
- జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో పరీక్ష రాయనున్న 16899 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ చందనా దీప్తి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో మొత్తం 16899 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్షా కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని కోరారు..

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని నేరల్లపల్లి గ్రామానికి చెందిన కర్నాటి అంకులు శుక్రవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 11వేల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చుబోయిన రమేష్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి మల్లమ్మ, రామస్వామి, మాజీ ఉపసర్పంచి ఉడుత వెంకటమ్మ యాదయ్య, మాజీ డైరెక్టర్ బచబోయిన సత్తయ్య, బ్యాంక్ డైరెక్టర్ మేకల సైదమ్మ, షేక్ హుసేన్, సైదు సీన్, గుండెబోయిన మల్లయ్య, రాములు, బచ్చనబోయిన కొండల్, శీను, రాజు, పొగాకు సతనారి, లక్ష్మణ్, ఎడ్ల అంజి, శ్రీశైలం, ఎరుకలి వెంకటేశం, చిన్న నరసింహ, పల్లె శ్రీరాములు, క్షత్రయ, తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈనాడు సంపాదకులు చెరుకూరి రామోజీరావు మృతికి సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనాడు యాజమాన్యం ఉప్పెనలు వచ్చిన ప్రాంతాలలో పక్కా గృహాలు, పాఠశాలలు నిర్మించారని చెప్పారు. ముఖ్యంగా మద్యపాన నిషేధ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మద్రాస్ నుండి చిత్రసీమ పరిశ్రమను హైదరాబాద్ రావడానికి కృషి ,రామోజీ ఫిలిం సిటీ నిర్మాణం చేయడం ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి మందికి ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి కోసం ఈనాడు దినపత్రిక తన పాత్రను పోషించిందని గుర్తు చేశారు. నాటి శాసనసభ్యులు మల్లు స్వరాజ్యం, నర్రా రాఘవరెడ్డి గార్లతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రామోజీ సంస్థలకు ,ఈనాడు దినపత్రికకు తీరని లోటని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల జూన్ మాస ఖాళీలను పదోన్నతుల్లో చూపించాలి

- బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్య శాఖ ఉన్నతఅధికారులు విడుదల చేసిన ఉపాద్యాయ పదోన్నతుల్లో జూన్ మాసంలో ఏర్పడే ఖాళీలను కూడా చూపి పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చాలా సంవత్సరాలు తర్వాత విద్యశాఖలో పదోన్నతులు కల్పిస్తున్నారని పెద్ద మొత్తంలో పదోన్నతులు కల్పిస్తే ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని చెప్పారు.జూన్ నెలలోనే పదోన్నతులు ఇస్తున్నందున ఈనెలలో ఏర్పడే ఖాళీలను పదోన్నతుల్లో ఎందుకు విద్యాశాఖ అధికారులను చూపించరని ప్రశ్నించారు.తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క జూన్ నెలలోనే 2నుండి 3 వెల ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆయా ఖాళీలను ప్రస్తుత పదోన్నతులతో భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో బంజారా ఉపాధ్యాయ సంఘం నాయకులు మక్ల నాయక్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,హరి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి

బడికి పోయే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .శ్రీనివాసులు అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా వారు బడిబాట కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు న్యాయమైన విద్యను అందిస్తున్నామని ప్రతి తల్లిదండ్రి కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోకియా నాయక్, నల్ల నరసింహ, ఎన్. లక్ష్మయ్య చంద్రయ్య, సైదా నాయక్, దయాకర్, వెంకటయ్య, సీతారాం పాల్గొన్నారు.



నాంపల్లి

నాంపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల అధ్యాపకులు శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిణి. విజయశ్రీ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం, పూర్తి హాస్టల్ సదుపాయము, ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్ ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. 6వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు పాఠశాల లో విద్యా బోధన చేస్తున్నట్టు తెలిపారు.

ఆటో, బైకు ఢీ

- ఏడుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆటో, బైకు ఎదురెదుగా ఢీకొనడంతో ఏడుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రామచంద్రగూడానికి చెందిన దర్శనం నవీన్, చిట్యాల గ్రామానికి చెందిన ఇటిక్యాల రాకేష్‌లు త్రిపురారం నుంచి మిర్యాలగూడ వైపు ద్విచక్ర వాహనంపై రాకేష్ చెల్లి పెళ్లి కార్డులు పంపిణీ చేసి తిరిగి వస్తుండగా మిర్యాలగూడ నుండి త్రిపురారం వైపు వెళుతున్న ఆటో తుంగపాడు సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో బైకు పై ప్రయాణిస్తున్న రాకేష్ నవీన్‌లతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మిర్యాలగూడకు చెందిన శివ, వంశీ, అశోక్‌లతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిలో ఏడు సంవత్సరాల పాప ఉన్నట్లు తెలిసింది. గాయాలైన బాధితులు మిర్యాలగూడలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బంధువులు తెలిపారు.

కంపు కొడుతున్న పెద్దవూర చౌరస్తా

- రెండు జాతీయ రహదారులకు అనుసంధానంగా ఎక్స్ రోడ్డు
- పారిశుద్యం పాటించని సమీప షాపులవారు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-పెద్దవూర



మండల పరిధిలోని పెద్దవూర నాగార్జున సాగర్ వెళ్లే చౌరస్తా పరిసరాలు కంపుకొడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపుల వాళ్లు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారు. గుంతల్లో వర్షపు నీటిలో చెత్త వ్యర్థాలు చేరి కంపు కొడుతోంది. దీంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది .హోటల్లు, తోపుడు బండ్లు, టీ -స్టాల్స్, షాపులు, భోజన హోటళ్ల వారంతా వ్యర్థాలను వేస్తున్నారు. చౌరస్తా సమీపంలో సబ్ స్టేషన్ ఉంది. ఇక్కడికి కరెంటు విషయంలో రైతులు నిత్యం ఏదో సమస్యల పై వస్తుంటారు. వారికీ సబ్ స్టేషన్ ముందు మురుగు, చెత్త దర్శనం ఇస్తుంది. జెడ్చెర్ల కోదాడ జాతీయ రహదారి, నగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానంగా చౌరస్తా ఉంది. అంతే గాక అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఉన్న నాగార్జున సాగర్‌కు పెద్దవూర చౌరస్తా నుంచే ప్రతి నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి, ఉమ్మడి రాష్ట్రల మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, అధికారులు, అంతా ఇక్కడి నుంచి హైదరాబాద్ కు, సాగర్ కు వెళుతుంటారు.ఇంతటి ప్రాముఖ్యత వున్న పెద్దవూర చౌరస్తా చెత్త చెదారం తో దుర్వాసనకు నిలయంగా మారింది. ఇంత చెత్త వున్న ఎవరు పట్టించు కోవడం లేదు.గ్రామాల్లో చెత్త కనపడితే చర్యలు తీసుకునేందుకు ముందుకు వచ్చే అధికారులకు పెద్దవూర చౌరస్తా సమీపంలోని మురుగు నీరు, చెత్త చెదారం కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అలాగే పాఠశాలకు, వ్యవసాయక్షేత్రాలకు వెళ్లేవారు మురుగునీటితో, చెత్తతో దుర్వాసన వెదజల్లుతుండటంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అయినా పట్టించుకునే వారు లేరు. అధికారులు సైతం ఇక్కడ కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు వెంటనే చెత్తను తొగించి అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి వారంతా కోరుతున్నారు.

పరిశుభ్రత పాటించక పోతే జరిమానాలు విధిస్తాం

వర్కాల మోహన్ రెడ్డి ఎంపీడీఓ పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రం చౌరస్తా సమీపంలోని రోడ్లపై చెత్త పోశారని నా దృష్టికి రాలేదు. పరిశుభ్రత పాటించకపోతే జరిమానాలు విధిస్తాం. వినకుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం. రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి. లేదంటే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అజ్మీర వెంక మృతి



నవతెలంగాణ-చింతలపాలెం

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ భర్త అజ్మీర వెంక మృతి చెందారు.ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలేసి నివాళు లర్పించారు.రెండు రోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడిన అజ్మీర వెంక హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు.చాలాకాలం నుండి బీఆర్ఎస్కు అండగా వుంటూ, పార్టీకి ఎన్నో మరువలేని సేవలందించారని, ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో శనివారం సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అద్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి మాట్లాడారు.అనంతరం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షప్రధానకార్యదర్శులుగా చెవుల సైదయ్య, లచ్చిమళ్ళ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు జిల్లేపల్లి వెంకయ్య,సహాయ కార్యదర్శి పి.భిక్షం,కార్య నిర్వాహక కార్యదర్శి జిల్లేపల్లి వెంకయ్య,కో శాధికారి దొంగరి వెంకటేశ్వర్లుతో పాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



నేడు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

- అన్ని ఏర్పాట్లూ పూర్తి
- ఉదయం 8గంటల కల్లా అభ్యర్థులు హాజరుకావచ్చు
- అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట

నేడు జరిగే గ్రూప్-1 ప్రిమిలినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదనవు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక అన్నారు. శనివారం స్థానిక సాయి గౌతమి జూనియర్ కాలేజీలో చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించి మాట్లాడారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరగాలని, అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా ముందు పరీక్షా పత్రాలు ఓపెన్ చేయాలని కోరారు. అలాగే ఉదయం 8.00 గంటల నుండి అభ్యర్థులు లోపలికి పంపడం జరుగుతుందన్నారు. ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఉదయం 9.00 నుండి బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని సూచించారు. అభ్యర్థులు కేంద్రాలకు త్వరగా చేరుకోవాలని కోరారు. అన్ని కేంద్రాల్లోనూ ఉదయం 10 గంటలకు గేట్లు మూసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో లోపలికి అనుమతి ఇవ్వొద్దని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లో గల అంశాలను తప్పక పాటించాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షలకు రాయనున్నారని పేర్కొన్నారు. నేడు ఉదయం హుజూర్నగర్, కోదాడ, అలాగే తిరుమలగిరి, తుంగతుర్తి నుండి అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి బస్సుల సదుపాయం కల్పించామని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , రీజనల్ కో ఆర్డినేటర్ డా. వెంకటేశం,ప్రిన్సిపల్ వై.లక్ష్మయ్య గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీడీలు తీసిన గొల్లకురుమలకు నగదుబదిలీ చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వీరబోయిన రవి



నవతెలంగాణ-సూర్యాపేట

డీడీ లు తీసిన గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంవీఎస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీడీలు వాపసు వద్దని నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలని పేర్కొన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీకార్యక్రమం 2017 చేపట్టి కోటీశ్వర్లను చేస్తామని చెప్పి 7 సంవత్సరాల నుండి గొర్రెలు పంపిణీపూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఒక్కొక్కరు 43750 రూపాయలు డీడీలు కట్టి చాలా రోజులుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టినట్టుగా 100 రోజుల్లో రెండు లక్షల రూపాయలు పెట్టి గొర్రెలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా వారు తీసిన డీడీల డబ్బులు తిరిగి ఇవ్వడం సరి కాదన్నారు. డీడీ లు తీసిన వారందరికీ గొర్రెలకు బదులుగా,నగదు బదిలీ చేసి గొల్ల కురుమలను ఆదుకోవాలని కోరారు. లేకుంటే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చింతల లింగయ్య, కే సాంబయ్య ,శ్రీనివాస్ ,కోడి ఎల్లయ్య యాదవ్, లింగయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థుల నమోదు ప్రక్రియ గణనీయంగాపెంచాలని మండల పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు గల సౌకర్యాల కల్పన,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన,పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత,తదితర అంశాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, నరేందర్, రియాజ్,రమేష్,పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్,కారోబార్ అనిల్, అంగన్వాడీ టీచర్లు మాధవి, ఉమ, భాగ్యమ్మ, కలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సైనికాధికారి మధుసూదన్రావుకు దేశరత్న పురస్కార్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణానికి చెందిన మాజీ దేశ సైనికాధికారి ఇండియాన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్రావు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి రత్న పురస్కార్ జాతీయ కమిటీ దేశరత్న అవార్డుకు ఎంపిక చేసింది. శనివారం పట్టణంలోని కల్నాల్ సంతోష్బాబు విగ్రహం వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మధుసూదన్రావును ఘనంగా అభినందించి సన్మాని ంచారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో రెండు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంచే ఆయన అనేక అవార్డులు పొందారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవకోసం ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్థాపించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన సేవలకు గుర్తింపుగా దేశరత్న అవార్డు వచ్చిందన్నారు. భవిష్యత్ లో మధుసూదన్రావు మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అవార్డుకు ఎంపికైన మధుసూదన్రావు మాట్లాడుతూ దేశసేవే తన లక్ష్యమని సమాజ శ్రేయస్సు కోసం సంస్థ ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఇందులో భాగంగా సంతోష్బాబు విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటుచేసి ఏడాది అయిన సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి జగని ప్రసాద్, ఐవీఓ పీఆర్ఓ ఎస్.రమేశ్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు అనంత చక్రవర్తి, జనరల్ సెక్రెటరీ భరత్చంద్ర, సతీష్కుమార్, యాద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-సూర్యాపేట

బహుముఖ ప్రజ్ఞాశాలి, రామోజీరావు అస్తమయం భారతదేశ పత్రిక, టీవీ రంగానికే కాక ,యావత్ తెలుగు ప్రపంచానికి తీరని లోటని మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఒక జీవితకాలంలోనే ఒక వ్యక్తి ఎంత ఎత్తుకైనా ఎదగొచ్చన్న నిజాన్ని రామోజీ రావు జీవితాన్ని పరిశీలిస్తే తెలుస్తుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాల పాటు ప్రచార, ప్రసార వాణిజ్య వ్యాపార సినీ పరిశ్రమల పై రామోజీరావు తనదైన ముద్రవేశారని తెలిపారు. రామోజీరావు మరణం సాహిత్య సంగీత సినీ ప్రియులను. విషాదంలో ముంచెత్తిందన్నారు. వారికి మనం వికాస వేదిక పక్షాన నివాళులు అర్పిస్తుందని తెలిపారు.

మద్దిరాల : అక్షర యోధుడు ఈనాడు సంస్థల చైర్మెన్ చెరుకూరి రామోజీరావు మృతి చెందడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకుల సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి బాలయ్య, తోనుకునూరి రమేష్ గౌడ్, చామకూరి సుధీర్ గౌడ్, పొన్నం శేఖర్ గౌడ్, ఆకుల రమేష్, జక్కి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై... ప్రమాదాల నివారణకు మోక్షం

- హైదరాబాద్-విజయవాడ హైవేపై అండర్ పాసులు ఏర్పాటు
- పలిస్తున్న ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషి
- జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై అండర్ పాసులు, జంక్షన్ల అభివృద్ధి



నవతెలంగాణ-సూర్యాపేట



హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణ చర్యలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎన్హెచ్-163 పై పలు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎందరో ప్రాణాలు కోల్పోయిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో జాతీయ రహదారిపై నిర్మించిన ఫ్లైఓవర్ లకు అండర్పాసలు, రోడ్ల వెడల్పు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు పలు రకాలుగా డిమాండ్లు చేశారు. ఇంకొందరు ఆందోళనలు కూడా నిర్వహించారు. అయినా కూడా స్పందన్న కరువైంది.కాగా ఈ మధ్య కాలంలో జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై వరుస రోడ్డు ప్రమాదాల సంఘటనలు చోటుచేసుకుని దాదాపుగా యాభై మందికి పైగా మృత్యువాత పడ్డ విషయం తెల్సిందే. దీనిపై పోలీస్, ఎన్హెచ్ఏఐ,ఆర్.అండ్.బి అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు నిపుణుల సలహాలు సూచనలు తీసుకుని పైకి ప్రతిపాదనలు పంపారు. ఈ క్రమంలో ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ సహా పనుల బాధ్యతను ఎన్హెచ్ఏఐ ఓ ఏజెన్సీకి అప్పగించింది. ఇందులో భాగంగా చౌటుప్పల్ నుంచి నవాబ్పేట జంక్షన్ వరకు గుర్తించిన 17 బ్లాక్ స్పాట్లలో 10 చోట్ల అండర్ పాస్లను రూ.288 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై చౌటుప్పల్-నవాబ్పేట జంక్షన్ మధ్య అధికారులు గుర్తించిన 17 బ్లాక్ స్పాట్ల సహా పనుల నిర్వహణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయి. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియతో పాటు సహా పనుల బాధ్యతను ఎన్హెచ్ఏఐ ఓ ఏజెన్సీకి అప్పగించడంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగా జాతీయ రహదారిపై గుర్తించిన ప్రాంతాల్లో అండర్ పాసులు, రోడ్ల వెడల్పు, సూచిక బోర్డులు సహా పనుల నిర్వహణకు రూ.288 కోట్ల మేర నిధులను వెచ్చించనున్నారు.ఇదిలావుండగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గతంలో సర్వే చేసిన జాతీయ రహదారుల సంస్థ మొత్తం మార్గంలో 17 చోట్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించింది.కాగా తక్షణమే ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలకు ఉపక్రమించింది. అయితే మూడు, నాలుగేళ్లవుతున్నా ఇప్పటికీ ఆ ప్రక్రియ పూర్తికాలేదు. ఈ నేపథ్యంలో గతంలో ఒకసారి పనుల నిర్వహణ కోసం టెండర్లను ఆహ్వానించింది.

అయితే ఆ పనులన్నీ ఒకే సంస్థకు దక్కడంపై పలు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. దాంతో ఆ టెండర్లను రద్దు చేశారు. అప్పటి నుంచి ఆ అంశం పెండింగ్లో ఉండిపోయింది. ఇటీవల ఆర్ అండ్ బీ శాఖకు మంత్రిగా వచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి అటు కేంద్రంతో, ఇటు రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారుల సంస్థతో చర్చలు జరిపి హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 17 బ్లాక్స్పాట్లలో చేపట్టాల్సిన పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ఫలితంగా ఆ పనుల నిర్వహణకు లైన్ క్లియర్ అయింది.దీంతో పది అండర్ పాస్లు నిర్మించనున్నారు. వాటిల్లో చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల,సూర్యాపేట కు చెందిన టేకుమట్ల, జనగామ క్రాస్, ఎస్వీ కాలేజ్ తో పాటు విజయవాడ వెళ్లే మార్గంలో సూర్యాపేట ఫ్లై ఓవర్ ముగిసే చోట ఇంకా ముకుందాపురం, కొమరబండ క్రాస్ రోడ్, రామాపురం క్రాస్ రోడ్ లలో అండర్ పాసులు నిర్మించనున్నారు. ఇవే కాకా కట్టంగూర్ దగ్గర జంక్షన్ అభివృద్ధి, హైవే లైటింగ్తో పాటు, సూచిక బోర్డుల ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఇనుపాముల దగ్గర ఉన్న సర్వీస్ రోడ్ విస్తరణ,సూర్యాపేట లో గల దూరజ్ పల్లి దగ్గర ఉన్న జంక్షన్ అభివృద్ధితో పాటు మరో రహదారి నిర్మాణం, సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంకా ఆకుపాముల, నవాబ్పేట వెళ్లే మార్గాల దగ్గర ఉన్న జంక్షన్ల అభివృద్ధి తో పాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయితే జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ జరిగే అవకాశం ఉంది.

రేపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్పై ఉన్నతాధికారులతో సమీక్ష

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోనే గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్హాల్లో ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్పై ఉన్నతాధకారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 35 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, కోదాడ నియోజకవర్గంలో 19 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయన్నారు. కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ నాగార్జునసాగర్ ఎడమ కాలువపై, కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కృష్ణానదిపై, కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ మూసి నదిపై, కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పాలేరు వాగుపై నిర్మాణం చేసి ఉన్నాయన్నారు. ఈ స్కీమ్స్ కొన్ని గతంలో నిర్మాణం చేసి ఉన్నాయి. ఎక్కువ శాతం మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ఎమ్మెల్యే ,ఎంపీగా నిర్మాణం చేయించారని పేర్కొన్నారు.మరికొన్ని లిఫ్టలను ఈ మధ్య ఉత్తమ్కుమార్రెడ్డి మంత్రిగా మంజూరు చేయించారని తెలిపారు.ఇంకొన్ని లిఫ్ట్ స్కీమ్లు ఇప్పుడు రూపొందిచ బడుతున్నాయి. ఈ క్రమంలో పాతవి గాని, కొత్తవి గాని, నిర్మాణంలో ఉన్నవి గాని, ఇప్పుడు డిజైన్ చేయబడుతున్నవి గాని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి స్థాయి సామర్థ్యంతో నడవాలనే సంకల్పంతో రైతులతో చర్చించి, వారి సూచనలు తీసుకొనుట కొరకు జూన్ 10న మధ్యాహ్నం 2.00 గంటలకు కోదాడ గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు.గతంలో ఈ లిఫ్ట్ ల మెయింట్ నెన్స్ కోసం టెక్నికల్ స్టాఫ్ ఎవ్వరూ ఉండకపోయేవారు. రైతుల కమిటీకి మద్దతుగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ప్రతి లిఫ్ట్ కి లిఫ్ట్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ను కాంట్రాక్ట్ పద్ధతిలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.అన్ని లిఫ్టుల మరమ్మతులు చేయిస్తున్నారని పేర్కొన్నారు.అన్ని లిఫ్టలపై నీటిపారుదలశాఖ మంత్రి, హుజూర్నగర్ ఎమ్మెల్యే ఉత్తంకుమార్రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమీక్ష నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్కి సంబంధించిన ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నుంచి 5 నుంచి 10 మంది లబ్దిపొందిన రైతులు, ప్రజాప్రతినిధులు రావాలని, సలహాలు, సూచనలను ఇవ్వాలని కోరారు.



రాజీ మార్గమే రాజామార్గం

నవతెలంగాణ-కోదాడ రూరల్

సుదీర్ఘకాలంగా కోర్టులలో పెండింగ్లో వున్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్ అన్నారు.శనివారం పట్టణంలోని కోర్టులో నిర్వహించిన లోక్అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు.కోదాడ కోర్టులలో వున్న 3,847 కేసులను లోక్అదాలత్లో పరిష్కారమయ్యాయన్నారు.రూ.16,87,920 జరిమానాలు విధించామన్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీ హెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వర రావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్ పాషా, దావీదు,ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్ , నాగుల్ పాషా , కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- పట్టణ సీఐ రాము

నవతెలంగాణ-కోదాడరూరల్



క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని పట్టణ సీఐ రాము అన్నారు.శనివారం పట్టణంలోని కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్వే క్రికెట్ లీగ్ 2024 కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన క్రికెట్పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రికెట్ కేవలం ఆట కాదు.. ఇది మనల్ని బంధించి,హద్దులు దాటి,అందర్ని ఒకే వేదికపైకి తీసుకొస్తుందన్నారు.గేట్వే క్రికెట్ లీగ్ ఈ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్కు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారులు పెద్దలు కలిసి ఆడే ఒక క్రీడా అన్నారు.యువ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వారి కలలను సాకారం చేసుకోవడానికి కోదాడ క్రికెట్ అకాడమీ ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుందన్నారు.కోదాడ క్రికెట్అకాడమీ క్రికెట్ క్రీడాకారులను శిక్షణ ఇస్తున్న కోచ్ సిద్దిక్ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డా కొత్తపల్లి సురేష్,శ్రీలత, మీరా, ఖాజా మియా,రాజు, జబ్బార్, బుల్లయ్య రిజ్వానా, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, అకాడమీ నిర్వాహకులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు ,నోట్బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పంపిణీ చేసే ఉచిత పాఠ్య పుస్తకాలను జెడ్పీటీసీ రాపోలు నరసయ్య శనివారం ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ చత్రూ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు ఎం.బాలు, పి.సత్యనారాయణ ఉపాధ్యాయులు ఆర్.శ్రీను, ఆర్.సత్యనారాయణ, నవీన్కుమార్, వీరారెడ్డి, ఎంఆర్సీ సిబ్బంది పి.ప్రతాప్, కె.శ్రీనివాస్రెడ్డి, ఎం.పద్మ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో బస్ డిపోను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరిలో బస్ డిపోను ఏర్పాటు చేయాలనీ పలువురు ప్రజలు కోరుతున్నారు నాలుగు జిల్లాలకు కూడలి అయిన తిరుమలగిరి మున్సిపాలిటీలో బస్సుడిపోతో పాటు బస్టాండ్ లేకపోవడంతో నిత్యం వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కేంద్రం మీదుగా సూర్యాపేట జనగాం, తొర్రూర్, మహబూబాబాద్, యాదగిరిగుట్టలకు చెందిన ఎన్నో బస్సులు ప్రతినిత్యం తిరుమలగిరికి వచ్చి వెళ్తుంటాయి కానీ ఇక్కడి ప్రజల కోసం ప్రయాణికుల కోసం బస్ స్టేషన్ గాని బస్ డిపో గాని లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపార వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న తిరుమలగిరిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ జిల్లాలోనే రెండో స్థానంలో ఉన్న ఇక్కడ మాత్రం ఎలాంటి అభివృద్ధి లేదు మార్కెట్ కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుండి రైతులు వ్యాపారులు తమ సరుకులను కొనుగోలు చేయడానికి ఇక్కడికి వచ్చి వెళుతుంటారు ప్రతినిత్యం తిరుమలగిరిలో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్న ఇక్కడ మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు అంటున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు అభివృద్ధి చేయకపోవడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమైనారని తెలిపారు. ఈ ప్రాంతం నుండి ఎందరో ఎమ్మెల్యేలు గెలిచిన వారు స్వలాభం కోసం తమ సొంత ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి తిరుమలగిరిని విస్మరిస్తున్నారని తెలిపారు. గతంలో తిరుమలగిరిలో బస్సు డిపోను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్నో ఉద్యమాలు జరిపి కేసులపాలై జైలు కు వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి.ఎమ్మెల్యేలు గాని ప్రజాప్రతినిదులు గాని కనీసం తిరుమలగిరి అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం శోచనీయమని అని అంటున్నారు. నాలుగు జిల్లాలకు కూడలి అయిన తిరుమలగిరినీ విస్మరించి ప్రజా ప్రతినిధులు తుంగతుర్తి మోత్కూరు ప్రాంతాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు కాగా గత బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ పార్టీ చెందిన ఒక కీలక నేత నాగారం మండలాన్ని అభివృద్ధి చేసుకొని మళ్లీ ఈసారి అధికారంలోకి వస్తే నియోజకవర్గంతో పాటు డివిజన్ గా మార్చాలని ఆలోచన ఉన్నప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆ నాయకునికి నిరాశ మిగిలింది.ఇకనైనా ప్రజా ప్రతినిధులు మేల్కొని తిరుమలగిరిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తిరుమలగిరి మండలం ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీ వారికి ఎన్నికల్లో మెజార్టీ మాత్రం ఇస్తుందని తెలిపారు. ఇక్కడ ఉన్న నాయకులు మాత్రం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ముందు తిరుమలగిరి అభివృద్ధి విషయమై కనీసం ఏమీ మాట్లాడకపోవడం శోచనీయమని తెలిపారు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అనే చందంగా మారిపోయింది తిరుమలగిరి పరిస్థితి. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు మేల్కొని బస్టాండ్ కోసం, బస్సు డిపో కోసం మరొక ఉద్యమాన్ని నిర్వహించాలని కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
ఆదివారం | జూన్ 09, 2024 | www.navatelangana.com

గ్రూప్-1 పరీక్షాకేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఆదివారం నిర్వహించే గ్రూప్-1 పరీక్ష జరుగుతున్న దృష్ట్యా కలెక్టర్ హనుమంతు కె. జెండగే శనివారం భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ పీజీ కళాశాల, మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో ఏర్పాటు



చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

తంగళ్ళపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

టీపీసీసీ డెలికేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ జన్మదినం సందర్భంగా శనివారం రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమంలో చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ రవి అన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.భువనగిరి పట్టణ ప్రజలకు, బడుగు, బలహీనవర్గాలకు ఆయన సహాయం చేస్తూ ఎంతో పైస్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల యాదగిరి, రంగశ్యామ్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, నర్సింహాయాదవ్, ఉడుత కార్తీక పాల్గొన్నారు.



కొలుపుల మల్లేశం జీవితం ఆదర్శనీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సీపీఐ(ఎం) నాయకులు కొలుపుల మల్లేశం జీవితం ఆదర్శనీయమని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.భువనగిరి పట్టణానికి చెందిన కొలుపుల మల్లేశం 34వ వర్ధంతి సందర్భంగా హనుమన్ వాడలో ఉన్న స్థూపం వద్ద ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె మల్లేశం చిత్రపటానికి పూలమాలలేసి జోహార్లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన జీవితం కాలం పాటు ఎర్రజెండా నీడలో అనునిత్యం పేద ప్రజల కోసం



పాటుపడే వ్యక్తిగా భువనగిరి పట్టణ కేంద్రంలో అనేక ఉద్యమాలకు నిర్వహించినా ఉద్యమాల వేగుచుక్కగా మల్లేశం వెలిగారన్నారు. అసమానతలకు, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా, నీళ్ల కోసం పోరాడారన్నారు.భువనగిరి పట్టణంలో మహోత్తరమైన పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక ఉద్యమాలకు మార్గం చూపే విధంగా పాటుపడాలన్నారు. ఆయన ఆశయాల బాటలో ప్రయాణిస్తూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశంలో అవలంబిస్తున్న మతతత్వ విధానాలపై దేశ యువత పోరాడాలని, ఈ దేశ పాలకులు అవలంబిస్తున్న విధానాలపై పోరాడినప్పుడే కొలుపుల మల్లేశంకు మనమిచ్చే ఘననివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, నాయకులు వనంరాజు, ఎల్లయ్య, కొలుపుల విజయ్,కొత్త లక్ష్మయ్య, కొత్త లలిత,యాదాసు వినోద్ పాల్గొన్నారు.



అదేవిధంగా సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ నాయకులు కొలుపుల మల్లేశం ఆశయ సాధన కోసం పేద ప్రజలకు అండగా ఉంటామని సిపిఎం హనుమానువాడ శాఖ కార్యదర్శి బర్ల వెంకటేష్ అన్నారు. శనివారం కొలుపుల మల్లేశం 34వ వర్ధంతిని పురస్కరించుకొని హనుమాన్‌వాడలో సీపీఐ(ఎం) జెండాను ఎగురవేసి మల్లేశం స్మారకస్తూపం వద్ద పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో పుట్టి తనదైన శ్రామిక జీవనంలో ఎదిగి పదిమందికి అండగా నిలిచి ఎర్రజెండాను గుండెకు హత్తుకున్న వ్యక్తి మల్లేశం అన్నారు. తెలంగాణ సాయుధరైతాంగ విప్లవ పోరాటానికి పురుడుపోసుకున్న త్యాగాలగడ్డ భువనగిరి అని, ఆ భువనగిరిలో పుట్టిన కొలుపుల మల్లేశం సహజంగానే ఎర్రజెండను భుజానకెత్తుకున్నారని తెలిపారు.ఇరుగుపొరుగువారు ఎలా ఉన్నా మిగతా సమాజం ఎంత వ్యతిరేకించినా నాడు దళిత, బహుజన, ముస్లిం సంక్షేమం సమానత్వం కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. హనుమాన్‌వాడ, సంజీవనగర్, జగ్గయ్యనగర్ అభివృద్ధికి సీపీఐ(ఎం) ముందుబాగాన ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కొలుపుల వివేకానంద, వడ్డే కృష్ణ, పడగేం కిషన్, ఆరే విజయకుమార్,తంబు వంశీ, నరాల నరసింహ, అజయ్ సింగ్, ఏర్పుల జహంగీర్, కస్తూరినాగరాజు, కొలుపుల నిఖిలేశ్వర్ పాల్గొన్నారు.



ఉచిత న్యాయసేవను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద నేరస్తులకు అందిస్తున్న మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలోని ఉచిత న్యాయసేవను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ప్రదీప్, చందన సూచించారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మెగాలోక్‌అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమన్నారు.కేసులు రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకోవడం ద్వారా ఇద్దరికీ న్యాయం జరుగుతుందన్నారు.కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, క్లయింట్లు, ప్రజలు, పోలీసుయంత్రాంగం అంతా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ ఉయ్యాల హనుమంతు, సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, పీపీ ఖాజాఅలీ, న్యాయవాదులు పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, దినేష్, సుక్క శ్రవణ్‌కుమార్, నోముల స్వామి, డి.సత్తయ్య, రమేశ్, సీఐవెంకటేశ్వర్లు, రామన్నపేట ఎస్ఐమల్లయ్య,సూపరింటెండెంట్ గంగాభవాని, శివరాజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈ నెల 10న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి చట్టం అమలు-సవాళ్లు' అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శనివారం మండలపరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి సదస్సు జయప్రదం కోసం కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.పేరుకే రూ.300 కూలి కానీ కార్మికులకు మాత్రం రూ.150 దాటడం లేదన్నారు.ఈ డబ్బులతో కుటుంబాన్ని ఏవిధంగా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.చట్టంలో కొలతలు పెట్టి కూలీల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కొలతలు రద్దు చేయడంతో పాటు రోజుకు రూ.600 ఇవ్వడంతో పనిదినాలను 200రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో పని ప్రదేశంలో మౌలికవసతులు ఉండేది కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ ఎత్తివేయడంతో కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.పని చేసిన డబ్బులు వారం వారం చెల్లించడం లేదని, రోజుకు ఎంత కూలి వస్తుందో



కూడా తెలియడం లేదన్నారు.ఫ్లేసిప్పులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు.పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే ఆదుకోవడం లేదన్నారు.చట్టంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్ట ఒపరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సదస్సులో కూలీలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి కుమార్, ఉపాధి హామీ కార్మికులు గుండ అంజమ్మ, రాగీరు నీలమ్మ, గాదె కృష్ణలీల, కోమరాజు లక్ష్మి మారగోని శోభ, ఊట్ల మాధవి, మోటలక్ష్మీ, రాచకొండయాదమ్మ, ఊట్ల శిరీష, పహిళ్ల మంజుల, గుండ జంగయ్య, గాదె కొండల్, కోమరాజు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ సివిల్‌కోర్టులో లోక్‌అదాలత్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం జూనియర్ సివిల్ కోర్టులో లోక్‌అదాలత్ కార్యక్రమం, జడ్జి సూర సుమలత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ కొత్త రూల్స్ తీసుకొచ్చిన నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరారు. సివిల్, క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తం 1999 పరిష్కరించబడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్, సీఐ కొండలరావు, జి వెంకట శ్రీను, న్యాయవాదులు రావుల రవీందర్‌రెడ్డి, భీమగాని శ్రీనివాసు, సాయికృష్ణ, హరికృష్ణ, వంగరిశివకుమార్, సీస శ్రీనివాస్, గొట్టిపాముల సాయికృష్ణ, పోసేటి రవికుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయ సేవా సంస్థ చట్టం ద్వారా ఉచితన్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు

నవతెలంగాణ-భువనగిరి

న్యాయ సేవా సంస్థ చట్టం ద్వారా ఉచితన్యాయం అందుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు అన్నారు.జాతీయ లోక్ అదాలత్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో శనివారం ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ



లోక్ అదాలత్ ను కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించి మాట్లాడారు.న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందుతుందన్నారు. లోక్‌అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణంలో ఉండొచ్చన్నారు.సివిల్ కేసులను పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు , ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందన్నారు, రాజీయే రాజ మార్గమని, ఈరోజు లోక్ అదాలత్‌లో వరకట్నం క్రిమినల్ కేసులోని ఇరువురు భార్యా భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనంలో కలువడం విశేషమన్నారు.జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటుచేయడమైనదన్నారు.కేసులపరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారన్నారు.పోలీసువారు వివిధ రకాల విధులలో నిమగ్నమై ఉంటూ సమయం కేటాయించలేని పరిస్థితులలో కూడా జిల్లాలోని పెండింగు కేసులను పరిష్కరించవలెనని చేసిన సూచనలకు అనుగుణంగా కృషి చేశారని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 8421 క్రిమినల్ కేసులు, 6 సివిల్ కేసులు, ఫ్రీలిటిగేషన్ కేసులు టెలిఫోన్ రుణబకాయల కేసులు 15, ఎస్‌బీఐ 13 కేసులను, ట్రాఫిక్ చలానా కేసులు 13974 మొత్తం 22429 పరిష్కరించ బడ్డాయన్నారు.ఈ కార్యాక్రమములో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిలత , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు,ఏసీపీ రవీందర్‌రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్,ఏపీపీఓ సౌజన్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జయపాల్, జి.శంకర్, కక్షిదారులు, పోలీసుయంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలలో రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మహిళలకు ప్రభుత్వంలో రిజర్వేషన్ కల్పించాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబితా అన్నారు.మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రభుత్వంలో రిజర్వేషన్ కల్పించి మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించాలని కోరారు.ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం చూపించి ఇళ్ల నిర్మాణం చేయాలని కోరారు.బ్యాంకు రుణాలిప్పించాలని డిమాండ్ చేశారు.రేషన్‌కార్డులు ఇప్పించాలని, వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, ఇంఢ్లజ్యోతి,నిమ్మల, అరుణ, నాగమణి, లావణ్య, సంధ్యారాణి,చిప్పల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన శివప్రసాద్

- వీధికుక్కకు వైద్యం అందించి మానవత్వం ప్రదర్శించిన వైనం

నవతెలంగాణ-రామన్నపేట

కన్నవారిని, అయినవారిని కాదనకుని వదిలించుకుంటున్న ఈ రోజుల్లో మండలకేంద్రానికి చెందిన ఒక యువకుడు ప్రమాదవశాత్తు రెండు కాళ్ల విరిగిపోయి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న 7, 8 మాసాల ఒక వీదికుక్క పిల్లను అక్కున చేర్చుకుని మెరుగైన వైద్యం అందిస్తూ మానవత్వం చాటుతున్న ఆ యువకుడి మానవత్వం తీరు అభినందనీయం... ప్రశంసనీయం.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం వెనుక వీధిలో నివాసముంటున్న కందుల శివప్రసాద్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు అమ్మ, తమ్ముడు, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పది రోజుల కింద తన ఇంటి సమీపంలోని వీధిలో ప్రమాదవశాత్తు మందుభాగం ఎడమకాలు, వెనకభాగం కుడికాలు రెండు కాళ్ల విరిగిపోయి రక్తం కారుతూ అచేతనంగా పడివున్న ఆరు, ఏడు మాసాల వీధి కుక్కపిల్లను అటువైపుగా వెళుతూ చూసి చెల్లించి పోయిన శివప్రసాద్ వెంటనే దానికి మంచినీరు తాపించి, సపరియలు చేశారు.వెంటనే స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు, సిబ్బంది ప్రాథమిక చికిత్సను అందించి, రెండు కాళ్ల విరిగిపోయాయని ఇది బతకడం కష్టమేనని వైద్యులు తెలపడంతో స్వతహాగా జంతు ప్రేమికుడైన శివప్రసాద్ చలించిపోయాడు. కట్లతో కుక్కను ఇంటికి తీసుకెళ్లిన శివప్రసాద్ ఇంటర్ నెట్, గూగుల్లో మెరుగైన వైద్యం కోసం వెటర్నటీ ఆసుపత్రులను సెర్చ్ చేశారు. చివరకు హైదరాబాద్‌లో ఒక ఆస్పత్రి చిరునామాను తెలుసుకొని అద్దెకారులో ఆ కుక్కను హైదరాబాద్ ు తీసుకెళ్లి మెరుగైనవైద్యం అందించారు.



అక్కడ డాక్టర్ కుక్కను క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని పరీక్షలు చేయడంతో పాటుఎక్సరేలు తీశారు.శస్త్రచికిత్స చేసి రెండు కాళ్లకు ఇంప్లిమెంట్(రాడ్లు, ప్లెట్స్) వేసి, కట్లు కట్టారు.సుమారు వైద్యం కోసం 40 వేల రూపాయలు ఖర్చు చేయడంతో పాటు దానికి కావాల్సిన రూ. 4వేల విలువైన మందులు,రూ. 3వేల విలువైన బోనును కొనుగోలు చేశారు.తర్వాత ఇంటికి తీసుకువచ్చి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వైద్యం అందిస్తున్నారు. సుమారు ఇప్పటివరకు రూ.55 వేలు ఖర్చయినట్లు శివప్రసాద్ తెలిపారు. జంతు ప్రేమికుడైన శివప్రసాద్ ఇవి భారంగా భావించకుండా ఒక ప్రాణాన్ని రక్షించాననే ఆనందం ఆయన కండ్లలో స్పష్టంగా కనిపించింది.

రూ.2.5 లక్షల ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన చెప్పు నేనయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.చికిత్స నిమిత్తం శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి రూ.2.5లక్షల ఎల్‌ఓసీ చెక్కును లబ్దిదారుల కుటుంబానికి హైదరాబాద్‌లో అందజేశారు.

రామోజీరావు మృతి పట్ల సంతాపం తెలిపిన క్యామ మల్లేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని క్యామ మల్లేష్ శనివారం గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మానవత్వానికి విలువనిచ్చేవారని కొనియాడారు. తన కుమార్తె వివాహానికి హాజరైన కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన చిత్రాలను మీతో పంచుకుంటు న్నామన్నారు.రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



భువనగిరిలో..

రాజపేట: మీడియా సంస్థల అధినేత, సినీ నిర్మాత, వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్‌కుమార్ రామోజీ కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ లేఖను విడుదల చేశారు. తన కార్యక్రమాలతో సమాజంపై బలమైన ముద్ర వేసుకున్న రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఆలేరులో..

ఆలేరుటౌన్: సినీ నిర్మాత, వ్యాపారవేత్త, ఎందరో వ్యాపారవేత్తలకు దిక్సూచి మార్గదర్శకులు రామోజీరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రామోజీరావురావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. బట్టి భట్టి విక్రమార్క,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌తో కలిసి ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టరు కుడుదుల నగేష్, రామోజీరావు పార్థీవదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అదేవిధంగా టీడీపీ రాష్ట్ర నాయకులు మర్రెడ్డి సామిరెడ్డి ఆలేరు పట్టణంలోని రైల్వేగేట్ వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మర్రెడ్డి సాంబిరెడ్డి,రాచర్ల నర్సింహులు,బోగ సంతోష్, వడ్డేమాన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : ఈనాడు మీడియా గ్రూప్ సంస్థల చైర్మెన్ రామోజీరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) జిల్లా కమిటీ శనివారం సంతాపం తెలిపింది.ఈ సందర్భంగా ఆ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద మాట్లాడుతూ రామోజీరావు పాత్రికేయరంగంలో చెరగని ముద్ర వేశారని, పత్రికా స్వేచ్ఛను, జర్నలిజం విలువలను కాపాడేందుకు విశేష కృషి చేశారన్నారు. పత్రికా రంగంలో రామోజీరావు ఒక నూతన ఒరవడి సృష్టించారనితెలిపారు. ఎందరో జర్నలిస్టులను తయారుచేసి తెలుగు సాహిత్య, సమాచారా భివృద్ధికి నిత్యం కృషి చేసారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన నర్సింహులు, ముత్యాల జలంధర్, కమిటీ సభ్యులు గుర్రాల శివ, వనం రాజు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలో సీపీఐ సీనియర్ నాయకులు చుక్క ముత్తయ్య దశదినకర్మ శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా నాయకులు చెడే చంద్రయ్య హాజరై నివాళులర్పించారు.రూ.10వేల ఆర్థికసాయాన్ని పార్టీ తరపున అందజేశారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి చేడే భిక్షం, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, రైతుసంఘం నాయకులు చెడిపల్లి రవీందర్, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్‌జడ్జి మోడల్ టెస్ట్

నవతెలంగాణ-భువనగిరి

ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 9న భువనగిరి బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగే జూనియర్ సివిల్‌జడ్జి మోడల్‌టెస్ట్‌కు యువ న్యాయవాదులు అందరూ పాల్గొనాలని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, భువనగిరి బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్ కోరారు.పరీక్షలు రాసే అభ్యర్థులు ,న్యాయవాదులందరూ రేపు ఉదయం 10:30గంలకు జెసిజే మోడల్‌టెస్ట్‌కు హాజరై తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు.యువ న్యాయవాదులంతా పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లికుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోదా వెంకటేశ్వర్లు, సురకంటి జంగారెడ్డి, నేహాల్ వాసిన్,మహేందర్, సురేష్, ఎస్.శారద, పాల్గొన్నారు.

జన్నె గణేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజాపేట

మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జన్న గణేష్ జన్మదిన వేడుకలు శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసిన జన్న గణేష్‌ను ఆయన శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజన్ నరేష్, రాజపేట ,యాదగిరిగుట్ట మండలాల నాయకులు పాల్గొని గణేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం శ్రీ స్వామి వారి తిరుకల్యాణ ఉత్సవం నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ఆ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం వారు ప్రత్యేక వాహనంలో, కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను ప్రజలకు ప్రముఖులకు అందజేస్తూ వివరాలు తెలిపారు.12 సంవత్సరాలపాటు ఈ కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుండి రాత్రి వరకు ఎదుర్కోళ్లు, కల్యాణోత్సవం, అన్నప్రసాద కార్యక్రమం, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఉదయం 8 గంటలకు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలు, అనంతరం స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం, 11:30 నిమిషములకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణమహోత్సవం అంగరంగవైభవంగా,సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు. సందర్భంగా ఆలయాన్ని పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా టెంట్లు వేసి ముస్తాబు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు.

తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు శనివారం పోచంపల్లిలో ఆ పార్టీ పట్టణకమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపేటలో 'నారీశక్తి' మహిళల సామూహిక పారాయణం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు.ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్‌చాలీసా, గోవిందనామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చనకార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాళ్లపద్మ, బిర్రు



భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజితభాయి , బచ్చలి అనిత, చామకూర అరుణ, బి. హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులున్నారు.అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్యసమర్పణ చేశారు.గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

చెరువు కాలువలో చెత్త తొలగింపు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని సంతోష్ నగర్ ప్రాంతంలో ఎర్రకుంట చెరువును నీరు ఇండ్లలోకి రాకుండా కాలనీ ప్రజలు ఇబ్బంది పడకుండా చెరువు కాలువలో పేరకుపోయిన చెత్తను, చెట్లను శనివారం స్థానిక కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ జేసీబీతో తొలగించారు. ఆమె వెంట స్థానిక ప్రజలు ఉన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణానికి చెందిన కొండ్లె శ్రీనివాస్ కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిన్నారుని ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గంగమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనబోల్ గ్రామంలో శనివారం నిర్వహించిన గంగమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, మాజీ సర్పంచులు కొండయ్య, బద్దం వరమ్మ రాంరెడ్డి, నాయకులు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయం

- ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణంలో చిన్నపిల్లలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో అపోలో మెడికల్ షాప్ వెనుక డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన తేజపిల్లల హాస్పిటల్, స్వప్న స్కాన్ సెంటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యశాలను పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా కొంతమేరకు సేవాదృక్పథంతో సేవలందించాలన్నారు.నాణ్యమైన వైద్యసేవలతో తేజ పిల్లల హాస్పిటల్ పేరు గడించాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించి వృత్తికి వన్నెతేవాలన్నారు. వైద్యశాల డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ మాట్లాడుతూ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రెండు వారాలు ప్రతి శుక్రవారం ఓపీ ఉచితంగా చూస్తామన్నారు. పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలం దించడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ స్వప్న, డాక్టర్ రామారావు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివరోజా, డాక్టర్ జనార్దన్, డాక్టర్ కకిరేణి కిషోర్, డాక్టర్ కక్కిరేణి దివ్య, కక్కిరేణి సూర్య నారాయణ, హరిబాబు లచ్చయ్య రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, గడ్డంనర్సయ్య పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

నవతెలంగాణ-సూర్యాపేట



గంజాయి నియంత్రణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో భావన అదినారాయణ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి యువత గంజాయి బానిసలు అవుతున్నారని పట్టణ ప్రాంతంలో ఉన్న యువత కాకుండా నేడు గ్రామీణ ప్రాంతంలో యువత కూడా గంజాయికి బానిసలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత దేశానికి రాష్ట్రానికి పేరు తేవాల్సినంత గంజాయి మత్తులో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి మత్తులో అనేక అక్రమాలకు నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి విక్రయిస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే, మరింత అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నర్సింహారావు, జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి గణేష్, బచ్చలకూరి సురేందర్, అబ్బురామ్, నాయకులు సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించి, ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎవీఎస్ భవన్ లో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాల అమ్ముతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 12న విద్యాసంస్థలు ప్రారంభ మవుతున్న నేపథ్యం లో ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం రోజునే యూని ఫామ్స్ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, సుమన్, వినయ్ , తస్వేష్ పాల్గొన్నారు.

టాస్క్ శిక్షణతో నైపుణ్యత మెళకువలు అలవాడతాయి

- పూర్తయిన టాస్క్‌శిక్షణ

నవతెలంగాణ-కోదాదరూరల్



విద్యార్థులకు టాస్క్ శిక్షణ సంస్థ ఇచ్చే శిక్షణతో ఉపాధి అవకాశాలు పొందేందుకు కావాల్సిన నైపుణ్యత మెలకువలు అలవడతాయని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు పేర్కొన్నారు.ఐదు రోజులుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శనివారంతో పూర్తయ్యింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణతో బీటెక్ విద్యార్థినులు ప్రోగ్రామింగ్ సి డేటా స్ట్రక్చర్ అంశాలపై సివిల్ ఈసీఈ విద్యార్థినులు ఉపాధి అవకాశాలను పొందే విధంగా నైపుణ్యతను పెంచుకునే అవకాశం లభించిందన్నారు. కళాశాల విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా ఒక్కటైన దంపతులు

నవతెలంగాణ-తుంగతుర్తి



వాళ్ళిద్దరూ భార్యాభర్తలు కొన్ని రోజులు బాగానే కలిసి కాపురం చేశారు. ఏమైందో ఏమో గాని వారి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. చివరికి విడిపోయే వరకు పరిస్థితులు వచ్చాయి. కొన్ని నెలలుగా వీరిద్దరూ కోర్టుల చుట్టూ తిరిగారు. తరువాత న్యాయవాదులు న్యాయమూర్తి సమక్షంలో వివాదాలు మరిచిపోయి కలిసి జీవిస్తామని ఒక్కటై తమ ఇంటికి వెళ్లిపోయారు.ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ విషయం చోటుచేసుకుంది వివరాల్లోకెళితే తిరుమలగిరి మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన పొన్నాల కార్తీక్‌కు నూతనకల్ మండలం ఎంకేపల్లి గ్రామానికి చెందిన మౌనికకు 2021లో వివాహం పెద్దల సమక్షంలో జరిగింది. వీరి కాపురంలో చిన్న చిన్న తగాదాలు ఏర్పడి మనస్పర్ధలతో విడిపోయారు. దీంతో మౌనిక నూతనకల్ పోలీస్ స్టేషన్లో తన భర్త పై ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఇరువురు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఫర్హీన కౌసర్ దంపతులిద్దరికీ కౌన్సిలింగ్ చేస్తూ వస్తున్నారు. దీంతో వారిద్దరూ కలిసి జీవించాలని నిర్ణయానికి రావడంతో తమ కేసులకు రాజీపడి జడ్జి సమక్షంలో కలిసి జీవిస్తామని ఇరువురు పూల దండలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సౌజన్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీలత కోర్టు సూపరిండెంట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ లోక్ అదాలత్ సభ్యులు గుగులోతు రాజా రామ్, బానోత్ ప్రతాప్ తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కతాలగూడెంలో రేషన్ కార్డు కూడా లేని మధ్యతరగతి నిరుపేద కుటుంబానికి దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ భూతం అరుణకుమారి మాట్లాడుతూమద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలు రాకుండానే వితంతువులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యాన్ని నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్ముందు సమాజ సేవలో పేదలకు ఉచితంగా అన్నదానం, విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్ప మరియమ్మ లక్ష్మమ్మ జ్యోతి, హేమలత, వర్షిత, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించండి

నవతెలంగాణ-చండూరు



బడీడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చండూరు ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, జిల్లా పరిషత్ హైస్కూల్ టీచర్స్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోడంగపర్తి, తాస్కానిగూడెం, శిర్దపల్లి, కోటయ్యగూడెం, పడమటితల ఉడతలపల్లి గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ వంటి సౌకర్యాలు గురించి తల్లిదండ్రులు వివరించారు. అనంతరం పాంప్లెయిన్స్ ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నరసింహారావు, వాసంతి, విజయలక్ష్మి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఫౌజియా, అలివేలు, సుమలత ఉపాధ్యాయులు, సిఆర్‌పి సైదులు పాల్గొన్నారు.

రామోజీరావు సేవలు మరువలేనిది



మిర్యాలగూడ..

మృతి పట్ల జర్నలిస్టులు సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మెన్ చెరుకూరి రామోజీరావు మృతి పట్ల మిర్యాలగూడ జర్నలిస్టులు సంతాపం తెలిపారు. స్థానిక అమరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా టీడీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదోద్దీన్, ఎండి.అస్లాం, కలిమేల నాగయ్య, వేణు, రమేష్, అశోక్, రంగ శ్రీను, మట్టయ్య, బాబు, టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మెన్ రామోజీరావు అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ మేరకు వారు శనివారం ఒక సంయుక్త ప్రకటన చేశారు. రామోజీరావు సేవలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకే కాకుండా యావత్ భారత దేశ ప్రజలు ఎప్పుడూ మరచిపోలేరని ఆవేదన వ్యక్తం చేశారు.

కొండమల్లేపల్లి : ఈనాడు పత్రిక సంస్థల అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త అయినటువంటి రామోజీరావు మృతి పత్రిక, మీడియా రంగానికి తీరనిలోటని కొండమల్లేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏడుకొండ రాము అన్నారు. శనివారం ఒక ప్రకటనలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీ రావు ఒక పేపర్ బాయ్, జర్నలిస్టుగా, వ్యాపార వేత్తగా తెలుగుజాతికి ఎన్నో సేవలు అందించారనీ ప్రపంచంలోనే రామో జీరావు హైదరాబాదులో రామోజీ ఫిలిం సిటీని ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అని అలాంటి ఒక మంచి మేధావి మృతి చెందడం యావత్ తెలుగుజాతికి ఎంతో బాధాకరమని అన్నారు. ఇప్పుడు వారి లేని లోటు పత్రికారంగానికి తీరనిలోటు అని అన్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కొండమల్లేపల్లి ....



చిలుకూరు

చిలుకూరు: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని ప్రెస్‌క్లబ్ మండలఅధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం రామోజీరావు మృతి చెందిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మీడియారంగం యొక్క బాధ్యతలు ఎలా ఉండాలి? ఎలా ముందు కొనసాగాలి? సమాజంలో ఎలా మెలగాలని మీడియా ద్వారా ప్రపంచానికి తెలిపిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ అలసకాని జనార్దన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలసకాని వెంకటయ్య, నాగేశ్వర్‌రావు, కొండవెంకయ్య, జర్నలిస్టులు దొడ్డ శ్రీధర్, కొడారుబ్రహ్మం, నూకపంగు సైదులు, గోవిందాచారి, మండవ వీరబాబు, సిద్దెల శ్రీను, గ్రంథాలయ మాజీ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి పట్ల మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దిగ్భ్రాంతి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు మృతి పట్ల మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించారని కొనియాడారు. అక్షర యోధుడుగా, తెలుగు వెలుగుగా పేరున్న రామోజీరావు సేవలు ఎనలేనివని తెలిపారు. తెలుగువారి జీవితాల్లో అత్యంత ప్రభావ వంతమైన ముద్రవేశారని కొనియాడారు. సమస్యలపై పోరాటంలో రామోజీరావు అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు, దేశానికి మంచిని మంచిగా, చెడును చెడుగా చాటిచెప్పారని తెలిపారు. రామోజీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం చిట్యాల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కరుణాకరరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి ,వార్డ్ కౌన్సిలర్ రెముడాల లింగస్వామి పాల్గొని బడిబాట కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెడుతున్నట్లుగా తెలిపారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని తల్లిదండ్రులు అందరూ తమ బడీడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ అండాలు , పీఆర్‌టీయూ తెలంగాణ మండల అధ్యక్షులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాదం భిక్షపతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కంఠమహేశ్వర ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని తంగెళ్ళగూడెంగ్రామంలో గౌడకులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర ఆలయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాలాధారణ చేసి వేద పండితులచే దేవతామూర్తులకు జలాభిషేకం, పసుపు, కుంకుమలు, పూలమాలలను దేవత మూర్తులకు సమర్పించి హారతి ఆశీర్వాదం అందుకున్నారు.అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం కాటమయ్య సూరమాంబ కల్యాణం నిర్వహించారు. నేడు గ్రామ దేవతలు ముత్యాలమ్మ వనంమైసమ్మ, ఎల్లమ్మ బలిహరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దేశగాని శ్రీనివాస్, కేశగానినర్సయ్య,భిక్షం, అబ్బగాని కోటయ్య, కానుగు శేఖర్, మామిడి కోటేశ్వరరావు, మామిడి శ్రీనివాస్, కందుల సైదులు, మామిడి కోటేశ్వరరావు, రామయ్య సైదులు, కోటయ్య, శ్రీనివాస్, వెంకన్న, అంజయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

లోక్ అదాలత్ తో కేసుల పరిష్కారం

- ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.వేణు

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమాజానికి నష్టం కలిగించని కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తున్నామని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మెన్ జి. వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన మెగా జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృత కేసులను వారికి వారే వచ్చి రాజమార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం లోక్ అదాలత్ చట్టం కల్పిస్తున్నదని ఆయన అన్నారు. సంవత్సరానికి 4 సార్లు కాకుండా ప్రతి రోజూ కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ లో తుది తీర్పు అవుతుందని? అవార్డు కాపీ ఇవ్వడం జరుగుతుందని పై కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని ఆయన అన్నారు. దురాశ వల్లనే అన్ని అనర్థాలని, సమస్యలు పరిష్కరించుకుంటే మేలని, వ్యక్తిగత, దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. కోర్టుకు వచ్చే ముందు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికీ ఉచిత న్యాయ సహాయమందించేందుకు ఒక న్యాయవాది ఉంటారని ఆయనను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజలు లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం అదనపు జిల్లా కోర్టులో అదనపు జిల్లా జడ్జి వేణు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి వారి వారి కోర్టుల్లో 105 సివిల్, 139 ఎస్టిసిలు, 25 క్రిమినల్, పిఎల్సి 25, ఈ పెట్టి 307, మొత్తం 701కేసులను ఉదయం నుండి సాయంత్రం వరకు పరిష్కరించారు. అదాలత్ లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.వేలాద్రి ఉపాధ్యక్షుడు ఎండీ.ఇబ్రహీం, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్న, ఒన్, టూ టౌన్ సిఐలు జి.సుధాకర్, పి.నాగార్జున, ఎస్ఐ శీనునాయక్లు పాల్గొన్నారు. అదాలత్ లో పాల్గొన్న కక్షిదారులు, ఫిర్యాదిదారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.

పట్టభద్ర సమస్యల పరిష్కారంలో మల్లన్న కృషి చేయాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టభద్రుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు.నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక కోర్టు ముందు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సీనేపల్లి సోమేశ్వర్, పోలబోయిన నరసయ్య యాదవ్, ఎండి షఫీ ఉల్లా, దోరేపల్లి రమేష్, ఎండి ఫరీదుద్దీన్, గుంటూరు మధు, దాసరి వెంకటేశ్వర్లు, కోసం రఘురామయ్య, పసల బాలరాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ అబ్దుల్ రషీద్ సేవలు మరువలేనివి

- రాష్ట్ర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆల్ మైనారిటీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ రషీద్ (బాబు రషీద్) సేవలు మరువలేనివని ఆల్ మైనారిటీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్, జనరల్ సెక్రెటరీ మాజీదు హుస్సేన్, సెక్రెటరీ ఆజామ్, జిల్లా అధ్యక్షులు ముజీబుద్దిన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ నజీర్, బషీర్ బేగ్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓఎస్ భవనంలో మొహమ్మద్ అబ్దుల్ రషీద్ (బాబు రషీద్) సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. చివరిలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ హెడ్ ఆఫీస్‌లో రాష్ట్ర స్థాయి అధికారిగా రిటైర్డ్ అయారని పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో అనేక సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని, నిరుద్యోగ యువతను ఉత్తేజం చేసే ఉపన్యాసాలు ఇస్తుండేవారని అన్నారు. అతను చేసిన ప్రత్యేక సేవలను మెచ్చి 1999లో చంద్రబాబు నాయుడు తన చిత్తూరు జిల్లాలో గిరిజనల అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారిగా నియమించు కున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జబ్బార్, మత పెద్దలు భషిరుద్దీన్, హష్మీ, అహమ్మద్ కలిమ్, కౌన్సిలర్ బషీరుద్దీన్, మాతంగి సత్యనారాయణ, హాషం, జాఫర్, చాంద్ పాషా , డాక్టర్ ఏప ఖాన్, అబ్దుల్ బారి, జమీల్ సాబ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఓరియంటల్ ఇన్సూరెన్స్, రివర్ హాస్పిటల్స్ సౌజన్యంతో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఓరియంటల్ ఇన్సూరెన్స్, రివర్ హాస్పిటల్ సౌజన్యంతో మండలంలోని బూరుగుల తండా గ్రామంలో శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు.గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సంబంధిత సమస్యలను బ్లడ్‌శాంపిల్స్ తీసి గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఓరియంటల్ డీజేఎం సావిత్రి, ఎం.వినయ్‌సాగర్, సూర్యపేట మేనేజర్ ఎస్.సాయి చౌహన్, మేనేజర్ ఎం.వినోద్‌కుమార్, ఎయం, ఎస్డిఎం ఎస్టిపి అనురాధ, డాక్టర్ ఎం.మోతిలాల్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ రాజు, గ్రామ మాజీ సర్పంచ్ రోజా, నాగు నాయక్,సెక్రెటరీ సత్యనారాయణలు పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన సాయికుమార్

నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును శనివారం మండల సోషల్ మీడియా కన్వీనర్ కోంద్ర సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సోషల్ మీడియా ద్వారా జనాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని సూచించారు.





15 మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఈనెల15న ఇందిరాపార్కు దగ్గర తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్ పిలుపునిచ్చారు.శనివారం ఉదయం భువనగిరిలోని ఎస్వీహోటల్‌లో మహాధర్నా విజయవంతం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించారు. వివిధ బీసీ కులసంఘాలతో కలిసి మాట్లాడారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులుదులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గమన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్‌కు 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీ జనసభ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఇక, ఈ నెల 15న ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ బీసీ కులసంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్‌యాదవ్, గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు అతికం లక్ష్మి నారాయణ గౌడ్, అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, టి.జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, ఎంపీటీసీ రాసాల మల్లేష్‌యాదవ్, గుండెబోయిన సురేష్‌యాదవ్, పల్లెగొర్లరాందేవ్, మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేష్, పల్లెపటి రాజు ముదిరాజ్, పాల్గొన్నారు.

పక్కాగా.. నల్లాల లెక్క

- మిషన్ భగీరథ పథకం పనితీరు పరిశీలన
- ప్రత్యేక యాప్ ద్వారా వివరాల నమోదు
- రేపటినుండి ప్రారంభం కానున్న సర్వే
- పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ పూర్తి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీరు తెన్నులపై ప్రభుత్వం ప్రత్యేక సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా గత ప్రభుత్వ హయాం లో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం పనితీరును తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించింది. వారు తమ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి భగీరథ పథకం నల్లా కనెక్షన్ల వివరాలను తెలుసుకోనున్నారు. సోమవారం నుంచి ఈ సర్వేను జిల్లాలో ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో జిల్లా పంచాయతీ అధికారి మురళి, మిషన్ భగీరథఅధికారుల సమక్షంలో శిక్షణ ఇచ్చారు. ఉదయం దేవరకొండ డివిజన్, మధ్యాహ్నం మిర్యాలగూడ, సాయంత్రం నల్లగొండ డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ పూర్తయింది. కాగా చిన్న గ్రామాల్లో కార్యదర్శులు సర్వే చేయాల్సి ఉంటుంది. పెద్ద పంచాయతీల్లో కార్యదర్శులతో పాటు, అంగన్వాడీలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చేయిస్తారు.

యాప్‌లో వివరాలు నమోదు...

తాగునీటి సర్వే కోసం ప్రత్యేకంగా ఓ యాప్ (మిషన్ భగీరథ అప్లికేషన్)ను రూపొందించారు. సెక్రటరీలు ఈ యాప్లోనే నల్లా కనెక్షన్ల వివరాలు నమోదు చేస్తారు. ప్రతి సెక్రటరీకి లాగిన్ ఐడీ, పాస్వర్డ్ కేటాయిస్తారు. గ్రామంలో ఎన్ని నివాసిత ప్రాంతాలు (హ్యాబిటేషన్లు) ఉన్నాయి. అందులో ఎన్ని ఇండ్లు ఉన్నాయి. ఎన్ని ఇండ్లకు మిషన్భగీరథ కనెక్షన్లు ఉన్నాయి. ఇంకా కొత్త కనెక్షన్లు ఇవ్వాల్సిన ఇండ్లు ఏమైనా ఉన్నాయా? ఉన్న కనెక్షన్ల ద్వారా ఇంటి అవసరాలకు సరిపోయేంత నీరు సరఫరా అవుతుందా? అనే వివరాలను నమోదు చేయాలని నిర్ణయించారు. ఇంటి ఫొటోతో పాటు, నల్లా కనెక్షన్ ఫొటో లను అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఒక నల్లా కనెక్షన్ ఉన్న ఇంట్లో ఎన్ని కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆ కుటుంబాల్లోని సభ్యుల సంఖ్య ఎంత?.. తదితర వివరాలు యాప్లో నమోదు చేస్తారు. ఎంత సమయం నల్లా వస్తోంది. ఇంకా నీటి సరఫరా పెంచాల్సిన అవసరం ఏమైనా ఉందా.? వంటి అంశాలను కూడా ఈ సర్వేలో పరిశీలించనున్నారు.

మున్సిపాలిటీలు వదిలేసి..

మున్సిపాలిటీల్లో ఈ సర్వే మినహాయించినట్లు తెలిసింది. మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్లపై ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి ఆదేశించారు. ఈ సర్వే కోసం కార్యదర్శులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పది రోజుల్లో ఈ సర్వేను పూర్తి చేయాలని వారికి సూచించారు.

కొత్త పైపులు అవసరమా?

మిషన్ భగీరథ తాగునీటి పథకం కింద జిల్లాలో ప్రస్తుతం సుమారు 3.93 లక్షల నల్లా కనెక్షన్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగలు రిజర్వాయర్ తోపాటు మరికొన్ని ప్రాంతాల నుండి నీటి సరఫరా జరుగుతుంది.6 ఆగస్టు 2016 లో ఈ పథకం పనులను మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లో ని కోమటిబండ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ప్రారంభించారు. అయితే ఈ పథకం ప్రారంభించినప్పటికీ.. ఇప్పటికీ ఇండ్ల నిర్మాణాలు భారీగా జరిగాయి. మరోవైపు కొత్త కాలనీలు కూడా వెలిశాయి. దీంతో చాలా కాలనీలకు మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్లు ఇవ్వలేదు. వీటికి కనెక్షన్లు ఇవ్వాలంటే ఏమైనా కొత్తగా పైప్ లైన్లు వేయాల్సి ఉంటుందా అనే వివరాలు ఈ సర్వే తేలే అవకాశాలున్నాయి.

సర్వే ఆంతర్యం ఏంటి..?

మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల పై ప్రభుత్వం చేపడుతున్న సర్వే ఆంతర్యం ఏంటో అధికారులకు కూడా అంతుచిక్కడం లేదు. నల్ల కనెక్షన్ల వివరాలను తెలుసుకొని, కనెక్షన్ లేని వారికి ఇప్పించడం కోసమా? నీటి సరఫరాను మరింత పెంచడానికా? లేదా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పేరున ఎంత ఖర్చు చేశారో తెలుసుకోవడానికా అనేది సర్వే అనంతరం తేలనుంది.

అమెరికాలో కోకా-కోలా గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్‌తో సమావేశం



నవతెలంగాణ-భువనగిరి

అమెరికా పర్యటనలో ఉన్న ఐటీ పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అట్లాంటాలోని కోకా-కోలా హెడ్‌క్వార్టర్స్ లో కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్‌తో సమావేశమయ్యారు.ఇరువురు నేతలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోకా-కోలా మేనేజ్ మెంట్ ను ఆహ్వానించారు. దాదాపు గంటన్నర సేపు నిర్వహించిన సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన పరిస్థితులను విజువల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఎక్కడ ప్లాంట్ స్థాపించినా అందుకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని కోకా-కోలా ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.భారతదేశంలో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని, గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని మంత్రుల బృందం జోనథన్‌కు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం పట్ల సానుకూలంగా స్పందించిన జోనథన్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. మంత్రులతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, పెట్టుబడుల శాఖ స్పెషల్ సెక్రెటరీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ఇతర బృందం పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం మధ్యాహ్నం గాలి దుమారంతో వర్షం కురిసింది.11 గంటలకే జిల్లాలలో పలు ప్రాంతాలలో మేఘావృతం ఉండడంతో చిరుజల్లులు కురిశాయి.మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి సుడిగాలితో కూడిన వర్షం కురుస్తుంది. భువనగిరి పట్టణంలోని రైతు బజార్ వద్ద వర్షపు నీటితో రోడ్డంతా లోతట్టుప్రాంతంగా మారింది.వాహనదారులకు అంతరాయం కలిగింది.యాదగిరిగుట్ట, వలిగొండ మండలం వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, భువనగిరిలో ఉన్న స్వర్ణగిరి దేవాలయానికి వచ్చిన భక్తులు సరైన వసతుల్లేక వర్షంలో తడిసిపోయారు. మృగశిర కార్తిలో వర్షం రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . భూసారం పెంచడానికి ముందస్తుగా వేసే జనము, జీలుగు లాంటి పచ్చిరొట్టె తాత్కాలిక పంటలు మరింత వృద్ధిగా పెరిగి భూసారం పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వివిధ పంటలకు నారు వేయడానికి ఈ వర్షం తోడ్పడుతుందని అదేవిధంగా భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు.



జానారెడ్డిని కలిసిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శనివారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. జానారెడ్డి కుమారుడు నల్లగొండ ఎంపీగా ఇటీవల అత్యంత మెజార్టీ ఓట్లతో గెలుపొందగా ఆయన అభినందించారు.శుభాకాంక్షలు తెలియజేశారు.మిఠాయిలు పంచారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన గడ్డం ప్రసాద్

నవతెలంగాణ-గుండాల

నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి గడ్డంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాలువాతో సన్మానించారు.విద్యార్థులు,నిరుద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల మీద గళం విప్పి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడికి పట్టం కట్టిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు.

మృగశిర కార్తె ప్రవేశంతో సబ్బండవర్గాల సంబురాలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మృగశిర కార్తె శనివారం ప్రవేశించడంతో ఆలేరు మండల పట్టణంలోని ప్రజలు రైతులు సంబురాలు నిర్వహించారు.చేపలకు పట్టణంలో మంచి గిరాకీ ఏర్పడింది. చేపల అమ్మే వ్యాపారి ఒక్కొక్కరు దాదాపు రెండు క్వింటాళ్ల వరకు విక్రయాలు చేసినట్లు తెలిపారు.ఇవాల్టితో మృగశిర కార్తె వచ్చేసింది. రోహిణి కార్తె ఎండలతో అల్లాడిపోయే జీవకోటికి మృగశిర కార్తె ప్రవేశం ద్వారా కాస్త ఉపశమనం కలుగుతుంది. తొలకరి చినుకులకు సూచనగా భావించే ఈ కార్తెలోనే రుతుపవనాలు ప్రవేశిస్తాయి.ఈ కార్తె వస్తే చాలు రైతులు ఏరువాకకు సిద్ధమవుతుంటారు. అందుకే ఈ కార్తెను ఏరువాక సాగే కాలం అంటుంటారు. ఏరువాక అంటే నాగేటి చాలు. ఈ సమయం వచ్చిందంటే, నైరుతి ప్రవేశంతో తొలకరి జల్లులు కురుస్తుంటాయి.మృగశిర కార్తె ఆరంభమైన రోజును వివిధ ప్రాంతాల్లో పలు పేర్లతో పండగ జరుపుకుంటారు. ప్రతి పల్లెలోని చెరువుల వద్ద సందడి కనిపించే దృశ్యాలు దర్శనమిస్తుంటాయి.ఇవాళ్టి నుంచి ప్రారంభమైన మృగశిర కార్తె15 రోజుల పాటు ఉంటుంది. తొలిరోజు ప్రజలు చేపలు తినేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ పద్ధతి అనాదిగా వస్తోంది. చేపలు తింటే, వ్యాధులు దూరమవుతాయనేది ప్రజల బలమైన నమ్మకం. దీనికి ఓ కారణం ఎండకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీంతో వేడి ఉండేందుకు చేపలను తింటారు.దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుందని చెబుతుంటారు.మరోవైపు కార్తె రాకతో వర్షాలు పడుతుంటాయి. ఫలితంగా కొన్ని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. తద్వారా కాస్త ఇమ్యూనిటీ పవర్ తగ్గే అవకాశం ఉంటుంది. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు చేపలు తింటుటారానే వాదన ఉంది. మొత్తంగా కార్తె తొలిరోజు రోజున ఏ ఇంట చూసినా వంట గదిలో చేపల పులుసు, వేపుడు వాసన గుమగుమలు కమ్మగా వస్తుంటాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వస్తామా తో బాధపడుతున్న ఎంతోమంది చేప ప్రసాదం కోసం హైదరాబాద్‌కు వెళుంటారు.



కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రూపొందించిన కరపత్రం, వాల్ పోస్టర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్ అధ్యక్షతన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎంఈఓ బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కరపత్రం ప్రచురించిన దాతలు ఝాన్సీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మూడవ విజయేందర్,డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి, పాండు నాయక్ లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భవాని, కౌన్సిలర్ రవి నాయక్, దామచర్ల ఎంపీపీ నందిని రవితేజ, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ఉపాధ్యాయులు పరశురాములు, నర్సిరెడ్డి, గోపికృష్ణ, ఉపేందర్ తావుర్య నాయక్, అనిత జ్యోతి, సంతోష్, అశ్విని, ప్రవీణ్, సబీహ సుల్తానా, లత, శారదాబాయి, జనార్దన్ రెడ్డి, సీమా, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌తో ఇరువర్గాలకు విజయం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కోర్టులో పెండింగుల ఉన్న కేసులను సామరస్యంగా శాంతియుత వాతావరణంలో రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలకు విజయం దక్కినట్టు అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ అన్నారు శనివారం న్యాయస్థానంలో జరిగిన మెగాలోకాదాలత్‌తో న్యాయవాదులు, కక్షిదారులు, పోలీస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఆస్తి వివాదాలలో ప్రజలు క్రిమినల్ కేసులలో ఇరుక్కుని తమ భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.వివాదరహితమైన మంచి సమాజాన్ని సాధించాల్సిన బాధ్యత పౌరులందరికీ ఉన్నదన్నారు.జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్ మాట్లాడుతూ న్యాయస్థానాలలో ఉన్న కేసులు అధికశాతం పరిష్కారం కాకపోవడానికి ముఖ్య కారణం ఈగో పట్టింపులుపంథాలుప్రధాన కారణమన్నారు.లోక్‌అదాలత్‌లో 56 క్రిమినల్ కేసులు 8 సివిల్ కేసులు రాజీపడగా వాటిని కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పునిచ్చారు.వివిధ కేసులో కక్షిదారులు రూ.30,36 500 జరిమానా రూపంలో న్యాయస్థానానికి చెల్లించారన్నారు.85 లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌ను కంపెనీలు మరణించిన వారి కుటుంబాలకు ఇవ్వడానికి అంగీకరించాయన్నారు.భూసేకరణ నష్టపరిహారం 50 వేల రూపాయలు ఇవ్వడానికి అధికారులు అంగీకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య,లోక్‌అదాలత్ సభ్యులు ఎంఎస్ రాఘవరావు,చెనగాని మహేష్, సుంకరి క్రాంతి, చక్రాల వెంకటేశ్వర్లు,సీహెచ్.యాదగిరి, కొట్టు సురేష్,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, తెప్పని శ్రీలక్ష్మి, రామలక్ష్మారెడ్డి, కమతం నాగార్జున, రమణారెడ్డి,శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, వి.అంజయ్య, ఎస్సై ముత్తయ్య, న్యాయ సేవాధికారులు, సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.